కొమరారం పీహెచ్‌సీని సందర్శించిన డీఎంహెచ్‌వో

మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌వో భాస్కర్‌నాయక్

ఇల్లెందు రూరల్, నవంబర్ 19: కొమరారం పీహెచ్‌సీని డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్ మంగళవారం సందర్శించారు. పీహెచ్‌సీలో ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ రికార్డులను తనిఖీ చేశారు. మందుల కొరత ఉందా లేని అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు మందుల కొరత లేకుండా చూసుకోవాలని పీహెచ్‌సీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ లోహిత, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జోనల్ క్రీడల్లో 'గురుకులం' విద్యార్థుల ప్రతిభ

క్రీడల్లో పతకాలు సాధించిన గురుకులం విద్యార్థులు

దమ్మపేట, నవంబర్ 19: తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకులంలో జోనల్ స్థాయి క్రీడాపోటీలు మరిపెడ గురుకులంలో జరగాయి. దమ్మపేట గురుకులానికి చెందిన విద్యార్థులు అత్యున్నత పతకాలు సాధించి అథ్లెటిక్స్‌లో ఓవరాల్ చాంపియన్‌షిప్‌గా నిలిచి పాఠశాల, కళాశాలకు వన్నెతెచ్చారని ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వర్లు మంగళవారం కొనియాడారు. జోనల్ స్థాయిలో మొత్తం 50 ఆటలకు పోటీలు జరగ్గా గురుకులంలో 31 పతకాలు సాధించడం గురుకులం చరిత్రలో ఒక మైలురాయిగా వైస్ ప్రిన్సిపాల్ ఉపేందర్ కొనియాడారు. జోనల్‌స్థాయిలో ప్రతిభ కనబర్చిన 31 మంది విద్యార్థులు డిసెంబర్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. అభినందించిన వారిలో ఉపాధ్యాయులు విశ్వనాథ్‌కుమార్, ఉషారత్నం, ధర్మారావు, మదన్‌లాల్, కె.శ్రీనివాస్, విద్యాసాగర్ ఉన్నారు.

నూరుశాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీవో మహాలక్ష్మి

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 19: గ్రామాల్లో నూరుశాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో మహాలక్ష్మి అన్నారు. మంగళవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. మరుగుదొడ్ల అవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలి

మాట్లాడుతున్న ఆవునూరి మధు

టేకులపల్లి, నవంబర్ 19: రైతులు కష్టపడి పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఆవునూరి మధు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జోగ పోతయ్య నగర్‌లో టేకులపల్లి, కొత్తగూడెం, పాల్వంచ, జులూరుపాడు నాలుగు మండలాల స్థాయి శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపి ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడం కోసం ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. గౌని నాగేశ్వర రావు, తుపాకుల నాగేశ్వరరావు, ఐఎఫ్‌టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగ పాణి, డి.ప్రసాద్, ఎట్టి నర్సింహారావు, గుగులోత్ రాంచందర్, మోతుకూరి మల్లి ఖార్జున్‌రావు, మంకెన వెంకటేశ్వరరావు, సోమ వినోద్, శ్రీనివాస్, రాజేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ ఫైర్

లగచర్ల ఘటనపై మాట్లాడితే ఎందుకు ఉలికిపాటు

మాట్లాడుతున్న సిలివేరి సత్యనారాయణ

ఇల్లెందు, నవంబర్ 19: లగచర్లలో గిరిజనుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలపై హైదరాబాద్‌లో హరిప్రియానాయక్ మాట్లాడితే ఇల్లెందు కాంగ్రెస్ నాయకులకు ఎందుకు అంత ఉలిక్కిపాటు అని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిలివేరి సత్యనారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని జగదాంబ సెంటర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. హరిప్రియా నాయక్‌ను విమర్శించే హక్కు మీకు లేదు అని, నేడు ఇల్లెందులో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి అసెంబ్లీలో ఆమె కొట్లాడి తెచ్చిన నిధులతోనే నేడు ఇల్లెందులో కొబ్బరికాయలు కొట్టి శిలాఫలకాలు వేసి శంకుస్థాపన చేస్తున్నారన్నారు. లకావత్ దేవిలాల్ నాయక్, శీలం రమేష్, పరుచూరి వెంకటేశ్వర్లు, జబ్బర్, అజ్మీర బావుసింగ్, నరగాని వసంత రావు, గిన్నారపు రాజేష్, సాతాల హరికృష్ణ, చాంద్ భాషా, మునిగంటి శివ, భూక్యా సురేష్, పాలడుగు రాజశేఖర్ పాల్గొన్నారు.

మావోయిస్టు దళ సభ్యుడి లొంగుబాటు

వివరాలు వెల్లడించిన ఎస్పీ రోహిత్ రాజు

లొంగిపోయిన మావోయిస్టు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, నవంబర్ 19 : మావోయిస్టు నాయకులు, పార్టీపై అసంతృప్తితో ఓ దళ సభ్యుడు జిల్లా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ అధికారుల ఎదుట లొంగిపోయాడు. వివరాలను ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పామేడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని లోరుగడ్డ గ్రామానికి చెందిన మడివి అయిత అలియాస్ మంగు 2020లో మావోయిస్టు పార్టీ నేత హిడ్మా నాయకత్వంలో ఫస్ట్ బెటాలియన్‌లో దళ సభ్యుడిగా చేరాడు. మంగు ప్రస్తుతం అదే దళంలో పనిచేస్తూ నాయకుల ఆదేశాల మేరకు ఇతర దళ సభ్యులతో కలిసి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన పలు విధ్వంసకర ఘటనల్లో పాల్గొన్నాడు. ఇటీవల బీజాపూర్ జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సీఆర్‌పీఎఫ్ క్యాంప్‌లు ఏర్పాటు చేస్తుండడంతో మావోయిస్టు పార్టీని వీడి పోలీసుల ఎదుట మంగు స్వచ్ఛందంగా లొంగిపోయినట్లు పేర్కొన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం తరపున అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించి వారికి పునరావాసం కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

విద్యార్థులు శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జారే

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 19: విద్యార్థులు శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అన్నదైవం పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ మనక్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను ఆయన ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సైన్స్‌తోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, సైన్స్ లేకుంటే ప్రగతి లేదన్నారు. విద్యార్థి దశలోనే శాస్త్రీయ అవగాహన పెంచుకోవాలన్నారు.

గురుకులంలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం

మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకులంలో రెండవ రోజు నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో విద్యార్థులు రకరకాల ప్రాజెక్టు పనులను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టు పనులు పలువురుని ఆకట్టుకున్నాయి.

సేకరించిన ధాన్యం మిల్లులకు తరలించండి

ధాన్యం నాణ్యతను తనిఖీ చేస్తున్న డీసీఎస్‌వో రుక్మిణీ దేవీ

అశ్వారావుపేట, నవంబర్ 19: రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని డీసీఎస్‌వో రుక్మిణీదేవి సొసైటీ బాధ్యులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం ఉండొదని స్పష్టం చేశారు. అశ్వారావుపేట, ఊట్లపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆమె సందర్శించారు. కేంద్రాల్లో ధాన్యం నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం ధాన్యం సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఆమె వెంట డీఎం త్రినాథ్‌బాబు, సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, సీఈవో మానేపల్లి విజయ్‌బాబు, పాలకవర్గ సభ్యులు బత్తిన పార్థ సారథి, తదితరులు ఉన్నారు.

ఖాళీ పోస్టులకు రాత పరీక్షలు

పరీక్ష రాస్తున్న అభ్యర్థులు

ఇల్లెందు రూరల్, నవంబర్ 19: ఇల్లెందు ఏరియా సర్వే విభాగంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ చైన్‌మెన్ పోస్టుల కోసం అర్హత కలిగిన ఉద్యోగులకు రాత, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. మంగళవారం ఏరియాలోని ఎంవీటీసీ కార్యాలయంలో ఎస్‌వోటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, సిబ్బంది ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌వోటూ జీఎం మాట్లాడుతూ.. ఏరియాలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ చైన్‌మెన్ -2 పోస్టుల కొసం నోటిఫికేషన్ విడుదల చేసి అర్హత ఉన్న వారి నుంచి దరఖాస్తు స్వీకరించామని, నేడు వారికి రాత పరీక్షలు నిర్వహించామన్నారు. గిరిధర్‌రావు, జీవీ మోహన్ రావు, బాలాజీనాయుడు, రవీందర్, అంజిరెడ్డి క్లర్క్ మౌనిక పాల్గొన్నారు.

అగర్వాల్ కంటి ఆసుపత్రికి నేత్రదానం

విశాలక్ష్మి నేత్రాలను కంటి ఆసుపత్రికి దానం చేస్తున్న రేపాక పూర్ణచందర్‌రావు

భద్రాచలం, నవంబర్ 19: భద్రాచలం పట్టణానికి చెందిన రేపాక రామారావు, బీఆర్ఎస్ కో-కన్వీనర్ రేపాక పూర్ణచందర్ రావు మాతృమూర్తి విశాలక్ష్మి(85) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందింది. ఆమె మరణానంతరం నేత్రాలను హైదరాబాద్‌కు చెందిన అగర్వాల్ కంటి ఆసుపత్రి ప్రతినిధులకు కుమారులు దానం చేశారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, నవంబర్ 19: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారికి అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి బేడా మండపంలో నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 'రైతునేస్తం' కార్యక్రమం


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

దమ్మపేట, నవంబర్ 19: మండల పరిధిలోని గండుగులపల్లి రైతు వేదికలో రైతునేస్తం కార్యక్రమాన్ని మంగళవారం ఏవో శీలం చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతులు తమ వరిపొలాల్లో వరి పంట వేసిన అనంతరం గడ్డిని కాల్చివేస్తున్నారని, గడ్డిని కాల్చివేయడం ద్వారా కాలుష్యమై సారవంతమైన భూమి పాడవుతుందన్నారు. ఏవో మాట్లాడుతూ.. రైతులందరూ తమ వరిపంట పూర్తయ్యాక గడ్డిని కాల్చకుండా వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఏఈవోలు తగరం అనుబాబు, ఓబులం వినోద్, మేకల దీప్తి, దొడ్డాకుల కేశవరావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లెందు రూరల్, నవంబర్ 19: మండల పరిధిలోని చల్లసముద్రం, రేపల్లేవాడలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించి అనంతరం మాట్లాడారు. ప్రభుత్వం 2024-2025 సంవత్సరానికి ఖరీఫ్ సీజన్‌కు కనీస మద్దతు ధర ప్రకటిస్తుందన్నారు. జీవో నెం. 27 ప్రకారం సన్న ధాన్యం రకానికి రూ.500లు బోనస్ ఇస్తుందన్నారు. మెట్టెల రామకృష్ణ, నాగేశ్వరరావు, బానోత్ రాంబాబు,కోటేశ్వరరావు, పులిగండ్ల మాధవరావు పాల్గొన్నారు.

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

టేకులపల్లి, నవంబర్ 19: దాస్‌తండా, రేగులతండా గ్రామాల్లో అసంపూర్ణంగా ఉన్న రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన దాస్‌తండా గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులను పరిశీంచిన ఆయన మాట్లాడుతూ.. దుమ్మూ ధూళి వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, త్వరగా పనులు పూర్తి చేయాలని పీఆర్‌ఏఈ నవీన్ కుమార్‌కు సూచించారు. ఎమ్మెల్యే నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

ప్రభుత్వసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలి

వినతిపత్రం అందజేస్తున్న పీవైఎల్, పీవోడబ్ల్యూ నాయకులు

ఇల్లెందు రూరల్, నవంబర్ 19: ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పీవైఎల్, పీవోడబ్ల్యూ నాయకులు డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్‌కు వినతిపత్రం ఇచ్చారు. మంగళవారం మండల పరిధిలోని కొమరారం పీహెచ్‌సీలో డీఎంహెచ్‌వోను కలిశారు. వాంకుడోత్ అజయ్, యదల్లపల్లి సావిత్రి, ధరావత్ దేవా, వాంకుడోత్ శంకర్, కాంతారావు, ముత్తక్క, ఈరు, కోటేష్, వినోద్ పాల్గొన్నారు.

శివాలయంలో లక్ష బిల్వార్చన

పూజలు నిర్వహిస్తున్న పురోహితులు

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 19: మండల కేంద్రంలోని భ్రమరాంబ సమేత శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పురోహితుడు సత్యానారాయణ శర్మ వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా స్వామివారికి బిల్వార్చన కార్యక్రమం నిర్వహించారు.

ఆటో బోల్తా.. ఆరుగురికి గాయాలు

చండ్రుగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో క్షతగాత్రురాలు

చండ్రుగొండ, నవంబర్ 19: చండ్రుగొండ శివారు లంకలవాగు సమీపంలో మంగళవారం కూలీలతో ప్రయాణిస్తున్న ఆటో అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆరుగురు కూలీలకు గాయాలయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని దామరచర్ల గ్రామం నుంచి పత్తి తీసేందుకు పది మంది కూలీలలతో వస్తున్న ఆటో చండ్రుగొండ శివారులో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలు సానిక క్రిష్ణమ్మ, భవానీ, లావణ్య, సౌజన్య, వెంకటలక్ష్మికి గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని చండ్రుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ముగ్గురిపై కేసు నమోదు

పాల్వంచ రూరల్, నవంబర్ 19 : అటవీ శాఖ బీట్ ఆఫీసర్ విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురిపై పాల్వంచ రూరల్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేశవాపురం వద్ద సోమవారం అనుమతి లేకుండా ఇసుక లోడుతో ట్రాక్టర్ వెళ్తున్నది. ఈ క్రమంలో అక్కడ బీట్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న బానోతు హరినాయక్ ట్రాక్టర్‌ను ఆపే ప్రయత్నం చేయగా.. డ్రైవర్ ఆపకుండా వెళ్లి సమీపంలో ఇసుకను అన్‌లోడ్ చేసి వెళ్లిపోయాడు. దీంతో బీట్ ఆఫీసర్ ఫిర్యాదు మేరకు ఎస్సై సురేశ్ నాగారం గ్రామానికి చెందిన డ్రైవర్, ఓనర్ బానోతు రవి, అనపురెడ్డి తమ్మయ్య, అన్నపురెడ్డి జయసూర్యలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఎన్ఏఎస్ పరీక్షలకు సిద్ధం చేయాలి

పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈవో

భద్రాచలం, నవంబర్ 19: డిసెంబర్ 4న జరిగే ఎన్ఏఎస్ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని మండల విద్యాశాఖాధికారి తోటమళ్ల రమ అన్నారు. మంగళవారం జగదీష్‌కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆమె సందర్శించి రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల ప్రగతికి సంబంధించి నోటు పుస్తకాలు, వర్క్‌బుక్స్, బోధనాతీరును పరిశీలించారు. అనంతరం విద్యార్థులను చదివించడం, రాయించడం చేశారు. ఎఫ్ఏ-1, ఎఫ్ఏ-2, ఎస్ఏ-1 విద్యార్థుల మార్కుల ప్రగతికి సంబంధించి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజా శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామయ్య సన్నిధిలో ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్

రామయ్య సన్నిధిలో నూతన న్యాయమూర్తి శివనాయక్

భద్రాచలం, నవంబర్ 19: భద్రాచలం సీతారామచంద్ర స్వామివారిని మంగళవారం భద్రాచలం నూతన ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. తొలుత ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించి స్వామివారికి పూజలు చేశారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలు అందించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మండలంలోని ఊట్లపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, తహసీల్దార్ పి.కృష్ణ ప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందించండి

బోర్డుపై విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న నాగరాజ శేఖర్

టేకులపల్లి, నవంబర్ 19: ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల్లో మౌలిక భాష, గణితం అభివృద్ధికి సామర్థ్యాలు పెంపొందించి డిసెంబర్ 4న జరిగే ఎన్ఏఎస్ పరీక్షలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఏ.నాగరాజ శేఖర్ అన్నారు. మంగళవారం టేకులపల్లి మండలంలో పాఠశాలల సందర్శనలో భాగంగా బావోజీతండా, దంతెల తండా, పాత లచ్చగూడెం ప్రాథమిక పాఠశాలలను, కిష్టారం ప్రాథమికోన్నత పాఠశాలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాడు దేవదాస్‌తో కలిసి సందర్శించారు. ప్రాథమిక స్థాయిలో వర్క్ బుక్స్, నోట్ బుక్స్ సక్రమంగా వినియోగించడం ద్వారా మంచి సామర్థ్యం సాధించవచ్చని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం జి దేవదాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం ఇస్తున్న పెన్షనర్ల సంఘం బాధ్యులు

భద్రాచలం, నవంబర్ 19: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ల నాగేశ్వరరావు, జిల్లా కోశాధికారి బందు వెంకటేశ్వరరావు డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారిణి రమాదేవికి వినతిపత్రాన్ని సమర్పించారు. సుబ్బారావు, పంపన సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, పురుషోత్తం, రామరాజు, బాలాజీరాజు, అనంతస్వామి, శివప్రసాద్, ఐలయ్య ఉన్నారు.